- కాంగ్రెస్ నాయకుల మోసపూరిత మాటలు నమ్మొద్దు
- 13 ఏండ్ల తర్వాత మైనంపల్లికి మెదక్ గుర్తొచ్చిందా?
- గడ్డికి, వడ్లకు తేడా తెలియని రోహిత్
- రాష్ట్రంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్న సీఎం కేసీఆర్
- ఆడబిడ్డగా ఆశీర్వదించి గెలిపించాలి
- మెదక్ పట్టణాన్ని, రామాయంపేటను ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి



## బీఆర్ఎస్‌లో చేరిక

మెదక్ మున్సిపాలిటీలోని పిల్లికొట్టాల్‌లో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ సునీతారెడ్డి భర్త అమృత్‌రెడ్డి పద్మాదేవేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ ప్రచారంలో మాజీ కౌన్సిలల్ చంద్రకళ, బీఆర్ఎస్ నాయకులు ప్రభురెడ్డి, ఉమర్, శివరామకృష్ణ, శంకర్, నగేశ్, కిరణ్, ముజీబ్, కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో ముచ్చటిస్తున్న పద్మాదేవేందర్‌రెడ్డి

# వార్ వన్ సైడే



కాంగ్రెస్ నాయకుడు అమృత్‌రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పద్మారెడ్డి



రామాయంపేటలోని ఎస్సీకాలనీలో మాట్లాడుతున్న మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, పక్కన పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట/మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 27: పేదల సొంతింటి కల నిజం చేసింది సీఎం కేసీఆర్ అని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని పిల్లికోటాల్, రామాయంపేటలోని డబుల్‌బెడ్‌రూం, ఎస్సీ కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు, పోచమ్మ గుడి వద్ద పూజలు చేశారు. రామాయంపేటలోని రోడ్డు పొడవునా వేలాదిగా ప్రజలు పద్మాదేవేందర్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టి, పూలవర్షం కురిపించారు. పట్టణ మహిళలతో కలిసి పద్మారెడ్డి దాండియా ఆడారు. పద్మాదేవేందర్‌రెడ్డి రావడంతో యువకులు, వార్డు కౌన్సిలర్లు కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా పద్మారెడ్డి మాట్లాడుతూ పేద వారు ఇల్లు కలిగి ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తున్నారన్నారు. పిల్లికోటాల్‌లో 12 వందల డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించారన్నారు. మరోసారి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్థలం గల వారికి ఇండ్ల నిర్మాణానికి రూ.3 లక్షలు సాయం అందజేస్తామన్నారు. 13 ఏళ్ల కింద ఎమ్మెల్యేగా కనిపించిన వ్యక్తి ఇప్పుడు తన కొడుకు కోసం మెదక్ టికెట్‌ను ఆశించి, భంగపడి అప్పటికప్పుడే కోట్లు ఖర్చు పెట్టి కాంగ్రెస్ కండువా కప్పుకుని ఓట్ల కోసం వస్తుండన్నారు. డబ్బు తీసుకుని టికెట్ ఇచ్చిన గజదొంగ రేవంత్‌రెడ్డి అని మండి పడ్డారు. నాయకుల మోసపూరితమైన మాటలు నమ్మొద్దన్నారు. మైనంపల్లి హన్మంత్‌రావు మెదక్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇక్కడి సమస్యలపై ఒక్కసారైన అసెంబ్లీలో లేవనెత్తలేదన్నారు. ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతు పదేండ్లు కాంగ్రెస్ పార్టీలో ఉండి కిందిస్థాయి నుంచి కార్యకర్తలను కాపాడుకుంటూ వస్తే నేడు డబ్బుకు అమ్ముడుపోయి టికెట్టు ఇవ్వడం సరైన పద్ధతి కాదన్నారు. గడ్డికి వడ్లకు తేడా తెలియని రోహిత్ ప్రజలకు న్యాయం చేస్తాడా అని ప్రశ్నించారు. పద్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం బీఆర్ఎస్ సత్తా చాటుదామన్నారు. రామాయంపేట ప్రచారంలో పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ సరాఫ్ యాదగరి, పీఏసీఎస్ చైర్మ్ బాదె చంద్రం, పట్టణాధ్యక్షుడు గజవాడ నాగరాజు, రామాయంపేట మాజీ సర్పంచ్ పాతూరి ప్రభావతి, కౌన్సిలర్లు దేమె యాదగిరి, మల్యాల కవిత, సుందర్‌సింగ్, బొర్ర అనిల్, చంద్రపు శోభ, చింతల రాధా భవాని, చిలుక గంగాధర్, బొర్ర అనిల్ తదితరులు ఉన్నారు.



మెదక్‌లో పద్మాదేవేందర్‌రెడ్డిని పూలమాలలతో సన్మానిస్తున్న మైనార్టీ మహిళలు



రామాయంపేటలో యువకుల్లో జోష్ నింపుతున్న పద్మాదేవేందర్‌రెడ్డి



మెదక్ పట్టణంలోని పిల్లికోటాల్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పద్మాదేవేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



రామాయంపేటలో యువకులకు షేక్ హ్యాండ్ ఇస్తున్న అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి